VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 210
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
శుక్రవారం 2 జనవరి 2026

# ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం

- ప్రకాశం జిల్లా పొదిలి లో వ్యాపారి అవినాష్‌తో ఎస్సై అనుచిత ప్రవర్తన బాధాకరం
- బాధితుడు అవినాష్‌ను ఫోన్లో పరామర్శించిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్
- ఎలాంటి కష్టమొచ్చినా తనను సంప్రదించాలని అవినాష్‌కు ధైర్యం చెప్పిన మంత్రి టీజీ భరత్

**ప్రకాశం జిల్లా పొదిలి,కలంకౌంటర్ :** ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ప్రకాశం జిల్లా పొదిలిలో ఆర్యవైశ్యుడు యాదాల అవినాష్‌ను స్థానిక ఎస్సై కొట్టిన నేపథ్యంలో మంత్రి టీజీ భరత్ ..అవినాష్ తో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఎస్సైపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఎలాంటి కష్టమొచ్చినా వెంటనే తనను సంప్రదించాలని బాధితుడు అవినాష్‌కు మంత్రి టీజీ చెప్పారు. ఇలాంటి సంఘటన జరగడం ఎంతో బాధాకరమని మంత్రి టీజీ ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఇలాంటి వాటిని సహించదన్నారు. ఆర్యవైశ్యులకు ఇబ్బందులు లేకుండా తమ ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. వ్యాపారులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తమ ప్రభుత్వం పెనుగొండను వాసవి పెనుగొండగా పేరు మార్చినట్లు మంత్రి టీజీ భరత్ గుర్తు చేశారు.




# చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు... కేసీఆర్ విమర్శలు దుర్మార్గం: ఏపీ మంత్రి ఆనం

- తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఫైర్
- కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు దుర్మార్గమైనవని వ్యాఖ్య
- కేసీఆర్‌కు నచ్చితే ఎంత, నచ్చకపోతే ఎంత అంటూ ఫైర్
- చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం మొదలైందన్న ఆనం
- ప్రతిపలు ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని ఆరోపణ



**అమరావతి,కలంకౌంటర్ :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని, అవి దుర్మార్గమైనవని మండిపడ్డారు. గురువారం నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన, కేసీఆర్ వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు అని ప్రపంచమంతా కీర్తిస్తోంది. అలాంటిది... కేసీఆర్‌కు నచ్చితే ఎం? నచ్చకుపోతే ఎం?" అంటూ ఆనం మండిపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేతృత్వంలో సుపరిపాలన అందిస్తున్నామని, దీన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ప్రతిపలు నిస్సిగ్గుగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని, కొందరు నాయకులు సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రామరాజ్యం ప్రారంభమైందని అన్నారు. తన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఇంతటి సుపరిపాలన చూడలేదని, కొత్త సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

**కేసీఆర్ ఏమన్నారంటే...!** ఇటీవల బీఆర్ఎస్ నేతలతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కేసీఆర్, తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూనే.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా, పెట్టుబడుల ఆకర్షణ కోసం నిర్వహించే సదస్సులు, చేసుకునే అవగాహన ఒప్పందాల (ఎంవోయూ) విషయంలో చంద్రబాబు అనుసరించిన వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రా(ష్టానికి పెట్టుబడులు తెచ్చేందుకు బిజినెస్ మీట్‌లు పెట్టడం, ఎంవోయూలు చేసుకోవడం సహజం. కానీ, గ్లోబల్ సమ్మిట్ పేరుతో దీనికి అనవసరమైన హైప్ క్రియేట్ చేయడం దేనికి? ఈ హైప్ కల్చర్‌కు ఆద్యుడు చంద్రబాబే కదా? అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత ఏపీ సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు కుదిరిన ఒప్పందాలపై కేసీఆర్ ఘాటుగా స్పందించారు. చంద్రబాబు చెప్పిన లెక్కల ప్రకారం చూస్తే, ఈపాటికి ఆంధ్రప్రదేశ్‌కు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలి. కానీ కనీసం రూ.10 వేల కోట్లు కూడా రాలేదు cc అని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలోనే విశాఖలో జరిగిన ఓ పారిశ్రామిక సదస్సు గురించి కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ccచంద్రబాబు తొలిసారి సీఎంగా ఉన్నప్పుడు విశాఖలో జరిగిన సదస్సులో ఎంవోయూలపై ఎవరు సంతకాలు పెట్టారో తెలుసా? వంట మనుషులు! స్టార్ టళ్లలో పనిచేసే వంటవాళ్లు, సప్లై చేసేవాళ్లతో సంతకాలు పెట్టించారు cc అంటూ వ్యాఖ్యానించారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల హామీలు ఇచ్చి, కనీస పెట్టుబడులు కూడా రాబట్టలేకపోయారని విమర్శించారు.






## హైదరాబాద్ లోక్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

–హైదరాబాద్,కలంకౌంటర్ :

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

–హైదరాబాద్,కలంకౌంటర్ :








# రాష్ట్ర ప్రజలకు కొత్త సంవత్సర కానుక

● 22ఎ జాబితా నుండి ఐదు రకాల భూముల తొలగింపు ● మరో నాలుగు రకాల భూములపై త్వరలో నిర్ణయం ● రెండు నెలల్లో ఫ్రీ ల్డ్ భూములపైనా నిర్ణయం ● ఫేక్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రద్దు చేస్తాం ● ఈ ఏడాది భూ నామ సంవత్సరం ● మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్ర ప్రజలకు రెవెన్యూ శాఖ కొత్త సంవత్సర కానుక నిచ్చింది. 22ఎ జాబితాలో ఉన్న 5 రకాల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించింది. ఈమేరకు రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ కొత్త సంవత్సరంలో తొలి ఫైలుపై సంతకం చేశారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతులకు, భూయజమానులకు ఉపశమనం కల్గించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశంతో గురువారం ఐదు రకాల భూములను 22ఎ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. మరో నాలుగు రకాల భూములపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశంలో చర్చించి వెనువెంటనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మాజీ, ప్రస్తుత సైనికోద్యోగులకు మరియు స్వాతంత్ర్య సమర యోధులకు, రాజకీయ బాధితులకు కేటాయించిన భూములు, 18.06.1954 కు ముందు అసైన్ చేసిన భూములు, ప్రయివేట్ పట్టా భూములను 22ఎ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అదే విధంగా కొంత భూమి కోసం ఆ సర్వే నెంబర్ లో ఉన్న మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచితే ఆ కొంత భూమిని సబ్ డివిజన్ చేసి దాన్ని మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచి మిగిలిన భూమి నంతా కూడా నిషేధిత జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అయితే షరతులగల పట్టా భూములు, సర్వీసు ఇనామ్ భూములు, గతంలో నిషేధిత జాబితా నుండి తొలగించినప్పటికీ రీ సర్వే సమయంలో మరలా 22ఎలో చేర్చిన చుక్కల భూములు, గతంలో 22ఎ జాబితా నుండి తొలగించని చుక్కల భూములపై వెనువెంటనే గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాన్ని నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అయితే ఐదు రకాల భూములకు సంబంధించి దాదాపు ఎనిమిది రకాల పత్రాల్లో ఏ ఒక్క పత్రమున్నా 22 ఎ జాబితా నుండి తొలగించాలని అన్నారు. భూ కేటాయింపుల కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ లేదా 10(1) రిజిస్టర్, అడంగల్స్, ఎస్ఎఫ్ఎ లాంటి పాత రెవెన్యూ రికార్డులు లేదా ఎసైన్మెంట్ రిజిస్టర్లు లేదా డీఆర్ దస్త్రాలు లేదా రికార్డ్ ఆఫ్ ల్డింగ్స్ లేదా రిజిస్ట్రేషన్ పత్రాలు లేదా 8ఎ రిజిస్టర్లు లేదా డికెటీ పట్టాల్లో ఏదైనా ఒకటి ఉన్నా 22 ఎ జాబితా నుండి తొలగించాలన్నారు. అధికంగా పత్రాలు కావాలంటూ భూయజమానులను తిప్పుకొవద్దని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఫ్రీ ల్డ్ భూములపైనా ఇప్పటికే జీవోఎం చాలా సార్లు చర్చించిందని, రెండు నెలల్లో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

**ఈ ఏడాది భూ నామ సంవత్సరం..** గత ప్రభుత్వం, వైసీపీ నేతలు పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని, వాటిన్నింటిపైనా గత ఏడాదిన్నర కాలం నుండి సమగ్రంగా విచారణ చేయిస్తాన్నామని చెప్పారు. ఈ ఏడాదిలో అప్పుడు భూ అక్రమాలకు పాల్పడిన వారందరు ఫలితం అనభవిస్తారని అన్నారు. గత ఏడాది నకిలీ మద్య నామ సంవత్సరంగా సాగిందని, నకిలీ మద్యం కేసులో ఉన్న వ్యక్తులంతా జైలు కెళ్లారని, ఈ ఏడాది భూ అక్రమార్కుల వంతు అని అన్నారు. అదే విధంగా రెవెన్యూ వ్యవస్థ పూర్తి స్థాయిలో ప్రజలకు అనుకూలంగా మార్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని, ఈ ఏడాది మరిన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ ఉద్యోగుల పని విధానాన్ని మెరుగుపరిచేందుకు సర్ ప్రైజ్ విజిట్స్ చేస్తామని చెప్పారు. అయితే క్షేత్ర స్థాయి సిబ్బంది కొరత కొంత మేరకు ఉందని, వార్డు సచివాలయాలు, గ్రామ సచివాలయాల్లోని అదనపు ఉద్యోగులను రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు ఒక కమిటీ నియమించినట్లు చెప్పారు. శుక్రవారం నుండి తొమ్మిదో తేదీ వరకు 21 లక్షల 80 వేల కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. తొమ్మిదో తేదీన ఏదోకచోట పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. రిజిస్ట్రేషన్ల శాఖలోనూ చాలా మార్పులు తెస్తున్నామని చెప్పారు. నకిలీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను రద్దు చేసే అధికారం కలెక్టర్లకు ఇస్తున్నట్లు చెప్పారు. డబుల్ రిజిస్ట్రేషన్ను ఏమాత్రం ఉపేక్షించేది లేదన్నారు. అందుకే ఈ ఏడాది భూ నామా సంవత్సరంగా తాను బావిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ ఫిర్యాదులకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిష్కారం చూపిస్తామని, అయితే చాలా అంశాలు రెవెన్యూ పరిధిలో లేనివి వస్తున్నాయని చెప్పారు. ఏఐ, బ్లాక్ చెయిన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వివాదాలను జీరో స్థాయికి తీసుకొచ్చేలా పాలన చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# శ్రీశైలంలో శాశ్వత పద్ధతిలో వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు

## –స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్



**అమరావతి,కలంకౌంటర్ :** ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలంలో శాశ్వత పద్దతిలో వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ శ్రీశైలం ట్రస్ట్ పాలక మండలి సభ్యులకు హామీ ఇచ్చారు. అమరావతిలోని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు ఏవి రమణ, బోడేపూడి వెంకట సుబ్బారావు, శంకరశెట్టి పిచ్చయ్యలు పట్టాభిరామ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. దేవస్థానం చిత్ర పటం, ప్రసాదం అందజేశారు. శ్రీశైలంలో పారిశుద్ధం, వేస్ట్ మేనేజ్ మెంట్, ప్లాస్టిక్ వినియోగం, పర్యావరణ పరిరక్షణ... తదితర అంశాలపై వారు పట్టాభిరామ్ తో సుదీర్ఘంగా చర్చించారు. ప్లాస్టింగ్ వినియోగాన్ని నిషేదిస్తాం ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ, శ్రీశైలంలో స్వచ్ఛతను కాపాడతామని, ప్లాస్టింగ్ వినియోగాన్ని నిషేదిస్తామని హామీ ఇచ్చారు. ప్లాస్టిక్ రహిత శ్రీశైలంగా తీర్చిదిద్దుతామని, బయోడిగ్రేడబుల్ మంచినీటి సీసాలను అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే, శ్రీశైలంకు ప్రతి రోజు వేలాది మంది భక్తులు వస్తూ ఉండడం వల్ల చెత్త ఎక్కువగా చేరుతుందని, పారిశుద్ధ్య పరిరక్షణకు అన్ని చర్యలు చేపడతామన్నారు. వేస్ట్ మేనేజ్ మెంట్ ద్వారా శ్రీశైలం దేవస్థానానికి సంపద సృష్టించే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళతామని చెప్పారు. శాశ్విత చెత్త నిర్వహణ ప్లాంట్ ద్వారా తడిచెత్త, పొడి చెత్త వేరు చేసి, శాక్ష్మయ పద్దతిలో క్షేత్రంలో మొక్కల పెంపకానికి అవసరమైన సేంద్రీయ ఎరువుల తయారీ, పొడి చెత్త రీసైక్లింగ్ ద్వారా దేవాలయానికి ఆదాయం వచ్చే మార్గాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. శ్రీశైలంని ఓ మోడల్ పుణ్యక్షేత్రంగా రూపొందిస్తామని చెప్పారు. త్వరలోనే తాను, తమ స్వచ్ఛ ఆంధ్ర కార్పోకేషన్ అధికార బృందంతో కలిసి శ్రీశైలం వెళతానన్నారు. దేవస్థానాన్ని సందర్శించి, అక్కడ పరిస్థితులను పరిశీలించి, అధికారులతో కూడా చర్చించి స్వచ్ఛ శ్రీశైలం బాధ్యత తీసుకుంటానని పట్టాభి రామ్ చెప్పారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం జ్యూయలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉడత్తు కిషోర్ ను అసోసియేషన్ ప్రతినిధులు,స్వర్ణకార సంఘం ,వెండి పనివార్ల సంఘం ప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# శిద్దా వారికి శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం



**ఒంగోలు,కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావుకు, వారి కుమారుడు యువ నాయకులు శిద్దా సుధీర్ కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువతో ఘనంగా సన్మానించి, కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మువ్వల శ్రీనివాసులు, కోశాధికారి రావికింద నరసింహారావు, రాష్ట్ర వాసవి సేవాదళ్ అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసులు, గౌరవ సలహాదారులు జలదంకి వెంకటకృష్ణారావు, మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ సింగంశెట్టి మల్లి, జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు అమరా భాను ప్రకాష్, ఆర్యవైశ్య నాయకులు కోట కిషోర్, మురారి శెట్టి సుధీర్ కుమార్, ప్రకాష్ తదితర ఆర్యవైశ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# శిద్దా వారికి శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం



**ఒంగోలు,కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావుకు, వారి కుమారుడు యువ నాయకులు శిద్దా సుధీర్ కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువతో ఘనంగా సన్మానించి, కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకా శం జిల్లా ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మువ్వల శ్రీనివాసులు, కోశాధికారి రావికింద నరసింహారావు, రాష్ట్ర వాసవి సేవాదళ్ అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసులు, గౌరవ సలహాదారులు జలదంకి వెంకటకృష్ణారావు, మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, మెంబర్షి ప్ కమిటీ చైర్మన్ సింగంశెట్టి మల్లి, జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు అమరా భాను ప్రకాష్, ఆర్యవైశ్య నాయ కులు కోట కిషోర్, మురారి శెట్టి సుధీర్ కుమార్, ప్రకాష్ తదితర ఆర్యవైశ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# గోల్డ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశీస్సులు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్టేట్ గోల్డ్..సిల్వర్.. డైమండ్ జ్యూయలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉడత్తు కిషోర్ కలం కౌంటర్ దినపత్రిక రవికుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి టిటిడి డైరీ ఇచ్చి ఆశీస్సులు అందజేశారు.పత్రిక అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉపాధ్యక్షులు సామా కాంతారావు గారు పాల్గొన్నారు

# సీఎస్ దంపతులకు టీటీడీ వేద పండితుల ఆశీర్వచనం



**విజయవాడ,కలంకౌంటర్ :** ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని సీఎస్ కె.విజయానంద్ దంపతులకు తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు ఆశీర్వచనం అందించారు. గురువారం సీఎస్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ వేద పండితులు టీటీడీ క్యాలెండర్, డైరీ తో పాటు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్



**తిరుపతి,కలంకౌంటర్ :** జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ కి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఇంచార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మోర్య

# శుభాకాంక్షలు




**తిరుపతి,కలంకౌంటర్ :** ఇంచార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మోర్య గారికి పుష్పగుచ్చా లు అందించి ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్న నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, డి. ఈ లు, ఏసీపీ లు, శానిటేరి సూపర్ వైజర్లు తదితరులు.

# స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు



**తిరుమల,కలంకౌంటర్ :** ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా ఏపీ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి , కావలి కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి. రమేష్ బాబు. మన ఏపీ ఆర్యవైశ్య మహాసభ అదనపు సెక్రెటరీ కనుమర్లపూడి. సురేష్ బాబు , సోదరులు రమేష్ బాబు , వెంకటేశ్వర రావు , ఎక్స్ ఎమ్మెల్యేలు నెలవల సుబ్రహ్మణ్యం , కంభం. విజయ రామ్ రెడ్డి ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు.

# తిరుమలలో మూడ్రోజుల్లో 1.77 లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం

**తిరుమల,కలంకౌంటర్ :** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు పరిపూర్ణ ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. తొలి మూడు రోజుల్లో (డిసెంబర్ 30, 31, జనవరి 1) మొత్తం 1,77,337 మంది భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. ఈ దర్శనాలు జనవరి 8వ తేదీ వరకు కొనసాగనున్నాయి. డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ప్రారంభమైన ఈ దర్శనాల్లో, మొదటి మూడు రోజులు ఈ–డిప్ రిజిస్ట్రేషన్ ద్వారా టోకెన్లు పొందిన భక్తులను మాత్రమే అనుమతించారు. శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ ప్రవేశ మార్గాల వద్ద టోకెన్లను స్కాన్ చేసి భక్తులను దర్శన క్యూలైన్లలోకి పంపించారు. గురువారం నాడు సాయంత్రం 5 గంటల సమయానికి 40,008 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేయాలి - ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు








**ఒంగోలు,కలంకౌంటర్ :** నూతన సంవత్సర సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పోలీస్ అధికారులు, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ తెలియజేశారు. కొత్త ఏడాదిలో రెట్టించిన ఉత్సాహంతో పని చేసేలా సిబ్బందికి స్ఫూర్తి నింపారు. కొత్త సంవత్సరంలో అందరికీ శుభములే కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ పోలీసింగ్ విధానాలు గురించి ఎస్పీ అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గత సంవత్సరం సాధించిన ప్రగతికంటే ఈ నూతన సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని సూచించారు. అందరూ సమిష్టి కృషితో ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని, సమస్యలతో వచ్చిన బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరిస్తూ వారి పన నిలవాలని తెలిపారు. బాధితులకు న్యాయం చేస్తామన్న నమ్మకాన్ని కలిగించే విధంగా పోలీసులు పనిచేయాలన్నారు. ఒక పోలీస్ అధికారిగా సమాజంలో మంచి పనులు చేసే గొప్ప అవకాశం ఉందని, మనం చేసే ప్రతి మంచి పని సమాజంపై విశేష ప్రభావం చూపుతుందన్నారు. కావున పోలీసులు నిత్యం ప్రజలతో మమేకమై, వారికి మరింత చేరువయ్యేలా సేవలను అందిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఏవైనా సమస్యలు లేదా సూచనలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.


**శిక్షణార్థులకు సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ..** అనంతరం నూతన సంవత్సర సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ డీటీసీ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రంలో కేక్ కట్ చేసి, శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 సంవత్సరం మీ అందరికీ ప్రత్యేకమైన సంవత్సరంగా నిలవాలని, మీకు మ, మీ కుటుంబ సభ్యులకు సుఖసంతోషాలు, ఆరోగ్యం, మరిన్ని విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఈ ట్రైనింగ్ అత్యంత ముఖ్యమైందని, దీన్ని సీరియస్‌గా తీసుకొని శ్రద్ధతో చేస్తురని ప్రశంసించారు. శిక్షణ సమయంలో గాయాలు కలగకుండా అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సానుకూల ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే, ఈ బేసిక్ ట్రైనింగ్ ఏ విధంగా కొనసాగుతుందో భవిష్యత్తులో కూడా అదే విధంగా విధి నిర్వహణలో ప్రతిబింబించాలన్నారు. శిక్షణలో క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని అధికారులను ఆదేశించారు. శిక్షణ నాణ్యతతో సాగాలని, స్పష్టమైన మరియు సరైన భాషలో బోధన ఉండాలని సూచించారు. శిక్షణార్థులకు ఏవైనా సమస్యలు ఎదురైతే స్వయంగా తెలియజేసుకునే విధంగా స్వేచ్ఛ కల్పించాలని అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. ట్రైనింగ్ సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అందరూ డిఎస్పీలు, సిఐలు,, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ సీనియర్ న్యాయవాది లంకిశెట్టి ఆశీస్సులు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు... సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ తన కార్యాలయంలో కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపి డైరీ అందజేసి ఆశీస్సులు అందజేశారు.పత్రిక అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.

# శుభాకాంక్షలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు... సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ని వారి కార్యాలయంలో కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కొమ్మారెడ్డిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు...

## -సంక్రాంతి ముగ్గుల పోటీలు

**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ , స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ కేక్ కట్ చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, భోధనేతర సిబ్బందికి పంపిణీ చేసి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో నూతన ఉత్సాహంతో విద్యార్థుల సమగ్రాభివృద్ధి కై కొమ్మారెడ్డి (E. M ) స్కూల్ సిబ్బంది మరియు యాజమాన్యం కృషిచేస్తామన్నా రూ అలాగే సంక్రాంతి సంబరాలలో భాగంగా పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 8 నుండి 10 వ తరగతి వరకు 50 మంది విద్యార్థినులు చక్కని అందమైన రంగవల్లులు వేశారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ ముగ్గులు వేయడం వాటికి రంగులు దిద్దడం మన భారతీయ సంస్కృతిలో ఒక భాగం అని, మన సంస్కృతిని పరిరక్షించుకోవలసిన భాద్యత మన పై ఉందని, విద్యార్థినులకు సంక్రాంతి సందర్భంగా ప్రతి సంవత్సరం పోటీలు నిర్వహిస్తూ మన సంస్కృతి సంప్రదాయాల పై అవగాహనను కలిగిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు ప్రథమ స్థానం - కె. గీతిక గణ శ్రీజ (9 వ తరగతి) ద్వితీయ స్థానం - జి. లక్ష్మి చరిత (9 వ తరగతి) తృతీయ స్థానం - వి. శ్రీ లక్ష్మి ప్రసన్న (8 వతరగతి)ఈ కార్యక్రమాలలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ , స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ , కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య , డైరెక్టర్ వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి, స్కూల్ H.M ఎన్. శ్రీనివాసరావు , పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కె. శ్రీనివాస రావు , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.










## బద్వేలు లో అధికారులకు కలం కౌంటర్ దినపత్రిక క్యాలండర్ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయుడు ప్రసాద్.

-బద్వేలు (కడప జిల్లా),కలంకౌంటర్ :

# చర్చిల్లో నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనలు

## క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపిన పేర్ని కిట్టు






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** 2026 నూతన సంవత్సరం సందర్భంగా గురువారం తెల్లవారుజామున నగరంలోని పలు చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గత కాలమంతా నీ రెక్కల కాపుదలలో మమ్మల్ని కాపాడావని.. ఈ నూతన యేడాది కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాచి కాపాడాలని క్రైస్తవులు యేసుక్రీస్తును ప్రార్థించి వేడుకున్నారు. నగరంలోని పలు చర్చలకు వైఎస్సార్‌సిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కృష్ణమూర్తి (కిట్టు) తదితర నాయకులు వెళ్లి క్రైస్తవులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని రైలుపేటలో ఉన్న బేతేలు మినిస్ట్రీస్ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న పేర్ని కిట్టు పాస్టర్ నేరెళ్ల వాల్టర్స్ ప్రేమ్ కుమార్ తో కలిసి నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. అలాగే మల్కాపట్టణంలోని ఎల్ఈఎఫ్, బైపాస్ రోడ్‌లోని జిజిఎం, మాచవరంలోని పెంతుకోస్తు, శారదనగర్‌లోని ఆర్ సి ఎం, ఈడేపల్లిలోని ది పెంతుకోస్తు చర్చిల్లో జరిగిన నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనల్లో పేర్ని కిట్టు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ మన ప్రాంతంలో వరి సాగు చేస్తున్న రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని వారి ఇబ్బందులు తొలగిపోవాలని ప్రార్థనలు చేయాలని క్రైస్తవులను కోరారు. వరి సాగు చేసే సమయంలో వర్షాలు, తుఫానులతో ఇబ్బందిపడి పంటను రక్షించుకున్నా ప్రస్తుతం గిట్టుబాటు ధర రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని, గిట్టుబాటు ధర ఇచ్చేందుకు పాలకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని ప్రార్థించాలని కోరారు. ఈ పర్యటనలో పేర్ని కిట్టు వెంట వైఎస్సార్‌సిపి జిల్లా కోశాధికారి బందెల థామస్ నోబుల్, ఆ పార్టీ నగర ఉపాధ్యక్షుడు గూడవల్లి నాగరాజు, కోఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, పార్టీ నగర నాయకుడు బూరగ రామారావు తదితరులు ఉన్నారు.

# ప్రకాశం కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరు నియోజకవర్గం తిరిగి ప్రకాశం జిల్లాలో కలిసిన సందర్భంగా, కలెక్టర్ ను కలిసి శాలువాతో సత్కరించారు. కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు



# శుభాకాంక్షలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవి కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వాసవి క్లబ్ ఐ పి సి యండూరి సురేష్,ఆర్ సి అన్నం అశోక్ ,సమాజం ఉపాధ్యక్షుడు మానేపల్లి సత్యనారాయణ తదితరులు.

# కోనా కు శుభాకాంక్షలు వెల్లువ









**ప. గో. జిల్లా,కలంకౌంటర్ :** ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు,సేవాదళ్ అధ్యక్షుడు కోనా హనుమాన్ బాబు లకు ఆర్యవైశ్య సంఘాల నాయకులు,పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# లంకిశెట్టికి శుభాకాంక్షలు వెల్లువ







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నూతన సంవత్సరం వేడుకలు గురువారం స్థానిక జగన్నాధపురం లోని లంకిశెట్టి బాలాజీ కార్యాలయంలో వివిధ సంఘాలు ,వివిధ వర్గాల ప్రముఖులు సమక్షంలో కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు.. మచిలీపట్నం కు చెందిన జనసేన తెలుగుదేశం పార్టీ బిజెపి నాయకులు మచిలీపట్నం టు వీలర్స్ మెకానిక్ అసోసియేషన్, పట్టణ వడ్రంగి కార్మిక సంఘం,పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్, పట్టణ పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది లంకిశెట్టి బాలాజీ 15వ వార్డ్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ పలు కేకులు కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు ఈశ్వరరావు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు లంకిశెట్టి వనజ చే కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ నూతన సంవత్సరం మచిలీపట్నం అభివృద్ధికి నాంది ప్రస్థానం కావాలని అన్నారు. అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర జనసేన పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు జోడిగుడ్ల చైర్మన్ వీరబాబు జనసేన పార్టీ నాయకులు తోట రాజేష్ సువర్ణ కళ్యాణమందిరం అధ్యక్ష కార్యదర్శులు ఆలపాటి రమేష్ పంచపర్వాల సుబ్బారావు మిర్యాల కాపునాడు అధ్యక్షుడు గంట సురేష్ పట్టణ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి అంజిబాబు తదితరులు పాల్గొని లంకిశెట్టి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు బాలాజీ ముందస్తుగా ఇచ్చిన పిలుపుమేరకు పలువురు అభిమానులు పెద్ద ఎత్తున నోటు పుస్తకాలు పెన్నులు లంకిశెట్టి దంపతులకు అందజేశారు.త్వరలో పేద పిల్లలకు అవి అందించడం జరుగుతుందని బాలాజీ తెలియజేశారు.. గూడూరు పోసినవారిపాలెం పెడనకు చెందిన పలు నాయకులు నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు

**లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీలో అన్నదానం...** నూతన సంవత్సరంలో పేదవాడు ఆకలితో ఉండకూడదని లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు హైదరాబాద్ కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్లు వర్ధినిడి శ్రీకాంత్ లంకిశెట్టి దీప్తి వారి కుమార్తె వర్ధినిడి ఆశ్రిత ఆధ్వర్యంలో మచిలీపట్నం ముస్తాఖాన్ పేట లో దేవుని తోటలోని ఎస్టీ కాలనీలో గురువారం మధ్యాహ్నం రెండు వందల మంది పేదవారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ప్రతి ఒక్కరూ పేదవారు ఉండే చోట అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పేదవాడి ఆకలి తీర్చాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత ఏజీఎం ఎల్ ఎస్ ఎస్ వి డి హనుమంతరావు అన్నారు. ప్రతి ఒక్కరు సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లంకిశెట్టి హరినాథ్ బాబు లంకిశెట్టి పద్మావతి, ఎల్. వనజ, నాగసాయి శ్రావణి, ఎల్. మోనిక లంకిశెట్టి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం


## -బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఫణి కుమార్



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పలువురు జిల్లా నుంచి విచ్చేసిన బ్రాహ్మణ ప్రముఖులు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ ను గురువారం మచిలీపట్నంలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పి. వి. ఫణి కుమార్ దృష్టికి తీసుకొచ్చి నూతన సంవత్సరం సందర్భంగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా నిరుపేద బ్రాహ్మణులను ఆదుకోవాలని కోరుతూ ఫణి కుమార్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, ఎం. సుబ్రహ్మణ్యం, జమ్మలమడక సేతురామయ్య, వడ్లమన్నాటి మారుతీ దివాకర్, కాళీపట్నపు రఘు, జె ఎస్ ఆర్ మూర్తి తదితరులతోపాటు జిల్లా నుంచి విచ్చేసిన పలువురు బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు.


# అరుణాచలంలో రూమ్స్

Estd.: 2016 ఓం శ్రీ అరుణాచలేశ్వరాయ నమః Regd. No. 56



**శ్రీ అరుణాచలేశ్వర స్వామి**



**ఆర్యవైశ్య వాసవీ నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్**

SRI ARUNACHALESWARA SWAMY ARYA VYSYA VASAVI NITHYA ANNADANA SATHRAM TRUST

మా బ్రాంచిలు : తిరుచానూరు, వారణాసి

కొత్త నెం. 19,20 పాత నెం. 32, 33, 9వ స్ట్రీట్,
మరియమ్మకోవెల వీధి, చిన్నమరియమ్మ అలయం ఎదురుగా,
మనలూర్‌పేట రోడ్, తిరువణ్ణామలై - 606603

Office Cell : 9493482811,9363259583, 8297482811, 9704863635

Scan for Location
NEW BUILDING


Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com